



# నవభూమి

## తెలంగాణ

అనుబంధం

20 జనవరి,2025 సోమవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


# అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

- గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరణ..ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన
- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ..ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- జిల్లా కలెక్టర్లతో మంత్రులు పొంగులేటి, తుమ్మల, ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, జనవరి 19, నవభూమి ప్రతినిధి-** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ లు జారీ చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియాని చివరి లబ్ధిదారుల వరకు అందిస్తామని ప్రకటించారు. ఇందులో ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని అన్నారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలని కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారిచేసింది. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న రేషన్ కార్డ్ల లబ్ధిదారుల జాబిత కులగణన (సామిజిక) సర్వే ఆదారంగా తయారు చేసిందని ఇది తుది జాబితా కాదని పేర్కొంది. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, గ్రామ సభల నిర్వహణ, తదితర అంశాలపై శనివారం నాడు డా.బి.ఆర్.అంబేద్కర్ సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతుంది. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను స్వీకరించాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పులకై దరఖాస్తులు కూడా స్వీకరించాలని స్పష్టం చేశారు. ఇప్పటికే , గతంలో జరిగిన ప్రజాపాలన సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉందని తెలిపారు.

ఈనెల 26 ప్రారంభించే నాలుగు పథకాలపై 21వ తేదీ నుండి ప్రారంభమయ్యే గ్రామసభల్లో ప్రజా అభిప్రాయలు/ ఫీడ్ బ్యాక్ లను తీసుకోవడంతో పాటు ఈ గ్రామ సభలు, ప్రజా పాలన సేవా కేంద్రాలలో కొత్తగా తీసుకున్న దరఖాస్తులు, %వీణా% కార్యాలయంలో ఇప్పటికే ఉన్న దరఖాస్తులను తగు రితీలో పరిశీలించిన తర్వాత మాత్రమే అర్హులైన లబ్ధిదారుల తుది జాబితాను ప్రకటించడం జరుగుతుందని మంత్రులు స్పష్టం చేశారు. అర్హులైన తుది జాబితాలను ప్రకటించడానికి ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు జారీచేయడం జరుగుతుందని తెలియ చేశారు ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇంటి స్థలం ఉన్న వారి జాబిత ఇంటి స్థలం లేని వారి రెండు



జాబితాలను గ్రామ సభలలో ప్రదర్శించాలని, అలాగే కొత్తగా గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను కూడా పరిశీలించాలని సూచించారు. రాష్ట్రం లో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. రేషన్ కార్డుల మంజూరికి గాను దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నిరంతరం కొన సాగుతుందని వారు స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతీ భూమికి రైతు భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. గతంలో వివిధ ప్రాజెక్టులకు, రహదారులకు, ఇతర ప్రభుత్వ అవసరాలకు ప్రభుత్వం సేకరించిన భూముల వివరాలు తహసీల్దార్ల వద్ద ఉన్నాయని తెలిపారు. వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసా లబ్దిదారులను గుర్తించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కనీసం ఇరవై రోజుల పాటు కూలి పనికి వెళ్లిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ కుటుంబంలో మహిళల బ్యాంకు కాతాలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్నిబదిలీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇటీవల రాష్ట్రంలో 156 గ్రామాలను మున్సిపాలిటీలలో కలపడం జరిగిందని, ఈ గ్రామాల్లో 2023 -24 లో జరిగిన ఉపాధి హామీ పనుల జాబితాను పరిగణనలో తీసుకోవడం జరుగుతుందని వారు స్పష్టం చేశారు.

**గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయండి - సి.ఎస్. శాంతి కుమారి**

ఈనెల 21 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను సి.ఎస్ శాంతి కుమారి ఆదేశించారు. గతం లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల మాదిరిగానే 21 నుండి జరిగే గ్రామ సభలకు కూడా చేపట్టాలని అన్నారు. ప్రతి రోజు ఒక గ్రామ పంచాయితీ లో మాత్రమే గ్రామ సభ నిర్వహించాలని,ఈ గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకం గా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని స్పష్టం చేశారు.

# ట్రాఫిక్ నియంత్రణకు పాడ్ కార్లు

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** మెట్రో స్టేషన్ నుంచి నేరుగా కార్యాలయాలకు.. బహుళ జాతి సంస్థల్లో విధులకు.. బహుళ అంతస్తుల భవనాలకు ప్రత్యేక మార్గాల్లో నేరుగా వెళ్లగలిగితే ఎలా ఉంటుంది? అచ్చంగా ఇలాంటి వ్యవస్థనే నగరంలో అందుబాటులోకి తీసుకురావాలని హైదరాబాద్ మెట్రోరైల్ లిమిటెడ్(హెచ్ఎంఆర్ఎల్) సంకల్పించింది. పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ (పీఆర్టీ) లేదా పాడ్‌ట్యాక్సీ పేరుతో కొత్త రవాణా వ్యవస్థను పరిచయం చేయాలని నిర్ణయించింది. ఈ వ్యవస్థలో భాగంగా పాడ్ కార్ లేదా పాడ్ ట్యాక్సీలను పరిచయం చేసి.. ప్రత్యేక కారిడార్లలో వాటిని నడిపేందుకు రూ.1,480 కోట్ల అంచనా వ్యయంతో సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ను సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ నెలాఖరులోగా లేదా ఫిబ్రవరి మొదటి వారంలో డీపీఆర్‌ను ప్రభుత్వానికి సమర్పించి, అనుమతులు, నిధులు కోరనున్నట్లు తెలుస్తోంది.రెండో దశ మెట్రోరైల్ ప్రాజెక్టు పూర్తయ్యేలోగా(2029 లక్ష్యం) పాడ్ కార్లను అందుబాటులోకి తీసుకువచ్చే దిశలో వడివడిగా అడుగులు వేస్తోంది. హైటెక్‌సిటీ, కొండాపూర్, మాదా పూర్, రాయదుర్గం పరిసర ప్రాంతాల్లోని మెట్రోస్టేషన్లు, కార్యాలయాలు, బహుళ అంతస్తులకు పాడ్ కార్ల సేవలను 2 కారిడార్లలో అందుబాటులోకి వస్తుంది.

# హైదరాబాద్‌లో భారీ ఐటీ పార్క్?

- రూ. 450 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం
- 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అభివృద్ధి
- క్యాపిటల్? ల్యాండ్? ప్రతినిధులతో సీఎం చర్చలు

**హైదరాబాద్, జనవరి 19, నవభూమి ప్రతినిధి-** సింగపూర్?లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం మరో ముందడుగు వేసింది. రాష్ట్రంలో రూ.450 కోట్ల పెట్టుబడులకు క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ ముందుకొచ్చింది. హైదరాబాద్ లో అత్యాధునిక ఐటీ పార్కు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. సింగపూర్ కేంద్రంగా విస్తరించిన ఈ కంపెనీ ప్రపంచ స్థాయి రియల్ ఎస్టేట్ సంస్థల్లో ఒకటి. హైదరాబాద్ లో 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో భారీ ఐటీ పార్క్‌ను అభివృద్ధి చేయనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సింగపూర్ లో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో క్యాపిటల్ ల్యాండ్ ఈ నిర్ణయం ప్రకటించింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రెటరీ విష్ణువర్ధన్? రెడ్డి, సీఎంవో స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి, క్యాపిటల్ ల్యాండ్ తరఫున ఇండియా ట్రస్ట్ మేనేజ్మెంట్ సీఈవో గౌరీ శంకర్ నాగభూషణం, సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోహర్ కియాతానీ తదితరులు పాల్గొన్నారు. క్యాపిటల్ ల్యాండ్ చేపట్టే కొత్త ఐటీ పార్కు హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలు రాయిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయ పడ్డారు.. క్యాపిటల్ ల్యాండ్ నిర్ణయాన్నిస్వాగతించారు.



బ్లూ చిప్ కంపెనీలు కోరుకునే ప్రీమియం సదుపాయాలు, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ల కు పెరుగుతున్న డిమాండ్‌ను అందుకునేలా అన్ని సౌకర్యాలను ఈ ఐటీ పార్కులో అందుబాటులో ఉంటాయి. ఈ సందర్భంగా గౌరీ శంకర్ నాగభూషణం మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో హైదరాబాద్ అన్ని రంగాల్లో సుస్థిరంగా వృద్ధి చెందుతోందని, తమ సంస్థ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించటం ఆనందంగా ఉందని అన్నారు.

క్యాపిటల్? ల్యాండ్? సంస్థ ఇప్పటికే హైదరాబాద్ లో అంతర్జాతీయ టెక్ పార్క్ అవాన్స్ హైదరాబాద్, సైబర్‌పెర్ల్ పార్కులను చేపట్టింది. గతంలో ఈ సంస్థ ప్రకటించిన 25 మెగావాట్ల ఐటీ లోడ్ డేటా సెంటర్ ఈ ఏడాది మధ్యలోనే అందుబాటులోకి వస్తుంది. ఐటీపీహెచ్ రెండో దశ ఈ ఏడాదిలో ప్రారంభమై 2028 నాటికి పూర్తి కానుంది.

# హైదరాబాద్‌లో మరోసారి డ్రగ్స్ కలకలం

**హైదరాబాద్ జనవరి 19, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను పట్టి పీడిస్తున్న భూతాల్లో 'డ్రగ్స్' ఒకటి. ముఖ్యంగా.. యువతీ యువకులు ఈ డ్రగ్స్‌కు బానిసలై, తమ ఉజ్వల భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. ఇది చట్టవిరుద్ధమని తెలిసినప్పటికీ.. దుండగులు అడ్డదారుల్లో ఈ డ్రగ్స్‌ను సరఫరా చేస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే పోలీసు అధికారులు హైదరాబాద్‌ను 'డ్రగ్స్ రహిత సిటీ'గా మార్చేందుకు తీవ్ర కసరత్తులు చేస్తున్నారు. ప్రత్యేక బృందాలుగా ఏర్పడి.. పంటల్లో చీడపురుగుల్లాగా డ్రగ్స్ అమ్ముతున్న దుండగులను వేటాడుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా హైదరాబాద్‌లో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టుబడింది. మాదాపూర్‌లో గంజాయి, హాష్ అయిల్ కలకలం సృష్టించింది. 830 గ్రాముల గంజాయితో పాటు 14 గ్రాముల హాష్ అయిల్‌ను శంషాబాద్ ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ టీమ్ సీజ్ చేశారు. ఐటీ క్యారిడార్‌లో ఉండే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లే టార్గెట్‌గా కేటుగాళ్లు గంజాయి విక్రయిస్తున్నారు. మాదాపూర్, శేరిలింగంపల్లి, గచ్చిబౌలి, కొండాపూర్, నానక్ రామ్ గూడలో ఉండే విద్యార్థులకు ఓ గ్యాంగ్ గంజాయి అలవాటు చేశారు

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు: ఎస్సై మహమ్మద్ గౌస్



**నర్సాపూర్ నవభూమి:** మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై మహమ్మద్ గౌస్ అన్నారు. కొల్చారం.మండల పరిధిలోని ఏడుపాయల టి జంక్షన్ వద్ద ఎస్సై ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు.మద్యం సేవించిన వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టి జరిమానా వేశారు. నూతన వ్యక్తులను ప్రశ్నిస్తూ వివరాలపై ఆరా తీశారు. వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. నంబర్ ప్లేట్ లేకుండా రోడ్డుపై నడిపిస్తున్న వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్లను ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడపరాదని హెచ్చరించారు. కార్యక్రమంలో,పిసి లు శంకర్ రావు, ప్రభాకర్,అశోక్ సిబ్బంది ఉన్నారు

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు: ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్




**పాపన్నపేట-నవభూమి:** మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు...ఆదివారం సాయంత్రం ఏడుపాయల కమాన్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు.మద్యం సేవించి వాహనాలు నడిపిన 10మందిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.ఆయన మాట్లాడుతూ...వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆదివారం భక్తుల భద్రత దృష్ట్యా ఏడుపాయల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కానిస్టేబుళ్లు యాదగిరి, హెూంగార్డు మల్లేశం, తదితరులున్నారు

## ఆనందోత్సాహాలతో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**గార్ల, నవభూమి, జనవరి 19:** గార్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997- 98 విద్యా సంవత్సరంలో విద్యాభ్యాసం పూర్తి చేసిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో నివాసాలుంటున్న విద్యార్థులంతా కలుసుకొని చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకోవడంతో పాటు ఒకరినొకరు తమ యోగ క్షేమాలను అడిగి తెలుసుకొని ఆనందంలో మునిగి తేలారారు. ఈ సందర్భంగా తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులు జ్యోతి, శారద, రామన్న, శీలం శెట్టి వెంకటేశ్వర్లు, వజ్రం నాగేశ్వరరావు, ఎడ్ల అప్పయ్యలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అబ్దుల్ వదూద్, కట్ట రమేష్, కొండల్ రెడ్డి, వెంకటప్రసాద్, హేమావతి, అరుణ కుమారి, శైలజ, అనిత,



భారతి, హరిబాబు, ఉపేందర్, షబ్బీర్, రవి, నరసింహారావు, శమీ సుల్తాన్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

# చిన్నగూడూరులో పూర్వ విద్యార్థుల కలయిక, ఆనాటి గురువులకు ఘన సన్మానం

**మహబూబాబాద్ జనవరి 19, నవభూమి:** 1987-88 విద్యా సంవత్సరంలో జెడ్ పి ఎస్ ఎస్ చిన్న గూడూరు హైస్కూల్ నుండి పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు, 37 సంవత్సరాల తర్వాత, తమ బాల్యం జ్ఞాపకాలను గుర్తుచేసుకోవడానికి మరోసారి చిన్న గూడూరు హైస్కూల్ ఆవరణంలో కలిసి ఒక స్మరణీయమైన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా, నాటి గురువులు అయిన చంద్రమౌళి, యాదగిరి, సారంగపాణి లను పూలాభిషేకంతో స్వాగతించి, సరస్వతి విగ్రహానికి జ్యోతి ప్రజ్వలనం చేసి, గురువులకు సన్మానించారు. కార్యక్రమం ప్రారంభంలో, స్మృతి సందర్భంలో, నాటి గురువులు, పూర్వ విద్యార్థులైన అమరులను స్మరించుకొని రెండు నిమిషాలు మౌనంగా నివాళి అర్పించారు. ఆ తర్వాత, ఆనాటి మధుర జ్ఞాపకాలను పంచుకోవడానికి విద్యార్థులు ఒకరితో ఒకరు తమ అనుభవాలను పంచుకుంటూ నాటి గురువులను ఘనంగా సన్మానించి, పాదాభివందనాలు చేశారు. ఈ కార్యక్రమంలో, పూర్వ విద్యార్థులు దర్మసోత్ వెంకన్న, గాడిపెల్లి శ్రీహరి, నెహ్రూ, జంపాల చక్రధర్, జెట్టి వెంకన్న, డొనికెని వెంకన్న, శ్రీలత,



పొన్నం రమేష్, నర్సయ్య, దేశగాని రమేష్, కోనం రమేష్, వీరనారాయణ, శ్రీదేవి, కృష్ణవేణి, నాగరాణి, వరలక్ష్మి, యాదగిరి, కాంతారావు, కిస్టు, మంగిలాల్ లు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమంలో, కొమురె వెంకన్న బృందం పాటలు, మిమిక్రీ, ఆటా పాటలతో అందర్నీ ఉత్తేజపరిచారు. జబర్దస్త్ రాజమౌళి, బండ వెంకన్న, భరత్, జిన్నా, సురేష్, ప్రవీణ్ లతో పాటు మహిళా కళాకారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని, ఉత్సాహాన్ని మరింత పెంచారు

# అ'పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

■ 18 సంవత్సరాల తర్వాత కలిసిన స్నేహబంధం



**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి జనవరి19 (నవభూమి):** జైపూర్ మండల కేంద్రంలో ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-08 పదవ తరగతి పూర్వ విద్యార్థులు18 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొన్నారు. తమకు విద్య నేర్పించిన గురువులను మర్యాద



పూర్వకంగా సన్మానించుకున్నారు. మరియు వారికి పాఠశాలతో ఉన్న అనుబూతులను జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఇందులో ఉపాధ్యాయులు వారి చక్కటి ఉపన్యాసాలతో అనుభవాలతో విద్యార్థి, విద్యార్థినులను ఆనందిపజేశారు. ప్రధానోపాధ్యాయులు అయినటువంటి కన్నయ్య, రామన్న, శ్రీమూర్తి, శ్రీనివాస్ రెడ్డి, మానిక్ పాషా, రఘుపతి రెడ్డి, శ్రీదేవి, యశోదర, జయశ్రీ ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# స్మారకార్ధ గ్రంథాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన



**మందమర్రి-నవభూమి-** పట్టణంలోని కె కె విద్యా విహార్ విద్యా సంస్థల వ్యవస్థాపకులు స్వర్గీయలు షౌకత్ అలీ ఖాన్ సంస్మరణ సభకు ఆదివారం చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరై ఆయన స్మారకార్ధ గ్రంథాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ భవన నిర్మాణానికి మంచిర్యాల జిల్లా ట్రస్మా ప్రైవేట్ పాఠశాల సంఘం అధ్యక్షులు అబ్దుల్ అజీజ్



జిల్లా ట్రస్మా తరుపున 40వేల రూపాయలు విరాళంగా అందజేశారు. అలాగే మంచిర్యాల ఉషోదయ పాఠశాల కరెస్పాండంట్ బాలాజీ 10 వేలు, మందమర్రి తవక్కల్ పాఠశాల తరుపున 25 వేల రూపాయలు విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, జిల్లా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

# ఫ్లెక్సీలు కట్టి నాయకులై పోదామనుకుంటున్నారు: జిల్లా ఎస్పీ

**కొత్తగూడెం జనవరి 19 నవభూమి ప్రతినిధి::** కొత్తగూడెంలో పెరిగిపోతున్న ఫ్లెక్సీల సంస్కృతిని అదుపు చేయాలని, మున్సిపల్ అధికారులు దీనిపై దృష్టి సారించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కోరారు. కొత్తగూడెం క్లబ్లో ఆదివారం నిర్వహించిన రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఫ్లెక్సీ ల గురించి ఎస్పీ తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ప్రజాసేవలో లేకున్నా కొందరు యువకులు కొందరు రౌడీషీటర్లు షార్ట్ కట్ లో నాయకులుగా ఎదిగేందుకు ఫ్లెక్సీలను మంచి మార్గంగా ఎంచుకున్నట్టు కనిపిస్తుందని ఎస్పీ ఎద్దేవా చేశారు. తెల్లటి వస్త్రాలు ధరించి, ఫ్లెక్సీ కోసం మంచి ఫోజు ఇచ్చి పట్టణంలోని నాలుగు ప్రధాన కూడళ్లలో నాలుగు సార్లు ఫ్లెక్సీలు కట్టి కొందరు లీడర్లు అయిపోదామనుకుంటున్నారని, అలాగే కొందరు రౌడీషీటర్లు సైతం ఇదే మార్గంలో ఫ్లెక్సీలు కడుతున్నారని దీనికి ఫుల్స్టాప్ పెట్టాలని ఎస్పీ కోరారు. సమావేశంలో ఉన్న మున్సిపల్ కమిషనర్ను ఉద్దేశించి మీరు వీటికి ఏమైనా అనుమతులు ఇస్తున్నారా అంటూ ప్రశ్నించారు. లేదని ఆయన సమాధానం ఇచ్చారు. దీనిపై మీపై బాగా ఒత్తిడి ఉందేమో అన్నారు. ఈ సంస్కృతికి అడ్డుకట్ట వేయాలని కొన్నిచోట్ల ప్రధాన కూడళ్లలో, టర్నింగ్ పాయింట్లలో ఫ్లెక్సీలు కడుతున్నారని, ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అన్ని రాజకీయ పార్టీలు దీనిపై దృష్టి పెట్టి ఈ సంస్కృతికి అడ్డుకట్ట వేయాలని ప్రజాసేవ చేయకున్నా నాయకులు అయిపోదాం అనుకునే వారిని అడ్డుకోకపోతే నిజమైన నాయకులకి ఇబ్బంది ఉండొచ్చాన్నారు.

# అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించాలి

## బిఆర్ఎస్ నేత కొప్పుల ఉపేందర్ రెడ్డి



**తిరుమలాయపాలెం నవభూమి జనవరి 19-** తిరుమలయపాలెం మండలంలో అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని భారత రాష్ట్ర సమితి మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దరఖాస్తుల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆయన విమర్శించారు. ఆరు గ్యారెంటీల మాదిరిగానే రేషన్ కార్డుల వ్యవహారం కూడా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. రేషన్ కార్డుల అర్హుల జాబితా ఏ విధంగా నిర్ణయించారో కూడా తెలవడం లేదని అన్నారు. అర్హుల జాబితాను గ్రామసభల్లో, వార్డు సభల్లో నే నిర్ణయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయని ప్రశ్నించారు. కులగణనలో చేసిన ఎంక్వయిరీ ఏమైందని ప్రశ్నించారు. మళ్లీ గ్రామసభలు వార్డు సభలు పెట్టి దరఖాస్తులు చేసుకోండి అనటం కాంగ్రెస్ కాలయాపనకు నిదర్శమని అన్నారు. ఈ సంవత్సర కాలం మొత్తం దరఖాస్తులు పెట్టుకొని ప్రజలు విసిగిపోయారని అన్నారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయకపోతే %దీ=ూ% పక్షన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# కష్టమర్ల నమ్మకాన్ని చురగొనాలి

## ప్రముఖ మోటివేటర్ డాక్టర్ నంది రామేశ్వరరావు

## శ్రీ వెంకటేశ్వర గార్డెన్స్ ఆధ్వర్యంలో మోటివేషన్ క్లాసులు

**ఖమ్మం, నవభూమి జనవరి 19:** భూమిని నమ్ముకుంటే ఎన్నడు నష్టం వాటిల్లదని, నేడు భూమి మీద పెట్టిన పెట్టుబడులు భవిష్యత్తుకు భరోసాగా నిలుస్తుందని ప్రముఖ మోటివేటర్ డాక్టర్ నంది రామేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మంలోని కోణార్క్ హెూటల్లో వెంకటేశ్వర గార్డెన్స్ అండ్ ఎస్టేట్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పొట్ట చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో ఏజెంట్ఈ కష్టమర్లకు జరిగిన అవగాహన సదస్సులో ప్రముఖ మోటివేటర్ డాక్టర్ నంది రామేశ్వరరావు క్లాసులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థిరాస్తులు మొక్కలు లాంటివని మొక్కలు వృక్షాలుగా ఎదిగినట్టు స్థిరాస్తుల విలువ పెరుగుతూ ఉంటుందన్నారు. భూమి మీద పెట్టుబడి పెడితే భరోసాగా బతకచ్చు అన్నారు

# ఐఎన్టియుసి నాయకులకు సన్మానం



**రామగిరి-నవభూమి-** సెంటినరీ కాలనీ లో ఐఎన్టియుసి కార్యాలయంలో ఓసీపీ-2 పిట్ కార్యదర్శి రామిళ్ళ మనోహర్ గారి ఆధ్వర్యంలో సింగరేణి రెస్క్యూ సర్వీసులో 25 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా జార?ండ్ రాష్ట్రంలోని ధన్బాద్ లో రెస్క్యూ సిల్వర్ జూబ్లీ అవార్డును పొందిన బత్తుల రమేష్ ను మరియు అస్సాం సోల్ లో జరిగిన కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కల్చరల్ మీట్ లో జరిగిన కల్చరల్ పోటీలలో మూడవ బహుమతి గెలుపొందిన తాళ్లపల్లి నారాయణ గౌడ్ ను ఐఎన్టియుసి నాయకులు సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రెస్క్యూ లో ఎన్నో కష్టనష్టాల ను చూస్తూ, ప్రమాదకరమైన పరిస్థితుల్లో కూడా ప్రాణాలను తెగించి పోరాట పటిమ చూపిస్తూ విజయవంతంగా 25 సంవత్సరాల సర్వీసును విజయవంతంగా పూర్తి చేసుకున్నందుకు బత్తుల రమేష్ ని అభినందిస్తున్నామని మరియు కోల్ ఇండియా స్థాయిలో జరిగిన ఇంటర్ కల్చరల్ పోటీలలో జానపద నృత్యం విభాగంలో మూడవ స్థానం పొందిన తాళ్లపల్లి నారాయణ గౌడ్ ని కూడా అభినందిస్తున్నామని, వీరిద్దరు ఐఎన్టియుసి యూనియన్ తరుపున ఆర్జీ-3 రెసిడెన్షియల్ కంపెనీ మెంబర్స్ గా ఉండడం తమకు ఎంతో గర్వకారణమని, భవిష్యత్తులో వీరిద్దరు ఇంకా ఉన్నత స్థాయిలో ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నామని ఐఎన్టిసి కుటుంబ సభ్యుల పక్షాన అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ కార్యదర్శి ఎల్లంకి రామారావు, సెంట్రల్ కమిటీ మీడియా కార్యదర్శి ఉయ్యాల కుమారస్వామి, సెంట్రల్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మద్ది రాజకుమార్, బ్రాంచ్ సెక్రటరీ నరెడ్ల శ్రీనివాసరావు, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీలు సందేల కుమార్, పీవీ గౌడ్, ఏఎల్పి ఫిట్ సెక్రటరీ మండల కొమురయ్య, ఆఫీస్ ఇంచార్జ్ మంగయ్య, రెసిడెన్షియల్ కమిటీ మెంబర్స్ పెద్ది సమ్మయ్య, బుద్దే సదానందం, ఒసిపి-2 సేఫ్టీ కమిటీ మెంబర్ ఒడేటి చంద్రశేఖర్, మైన్స్ కమిటీ మెంబర్ సురేష్, క్యాంటీన్ కమిటీ మెంబర్ సత్తయ్య, నాయకులు శ్రీనివాస్, మేకల మారుతి, వేముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటీనరీకాలని ఆధ్వర్యంలో

# ఉచిత కంటి పరీక్షలు చేసుకున్న వారికి బ్రెడ్ పంపిణీ




**రామగిరి-నవభూమి-** రామగిరి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ బుర్ర శశికళ ముత్యాలు గౌడ్ సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటీనరీకాలని మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 65 మంది పాల్గొనగా అందులో డాక్టర్ ప్రభాకర్ మరియు డాక్టర్ శరణ్య యాదవ్ పరీక్షలు నిర్వహించిన అనంతరం 27 మందికి కంటి ఆపరేషన్ అవసరం ఉందని గుర్తించి వారిని ఉచిత రవాణా సౌకర్యం కల్పించి, అన్ని సౌకర్యాలు కల్పించి రేకుర్తి హాస్పిటల్ కి తీసుకెళ్లడం జరిగింది ఈరోజు ఆపరేషన్ పూర్తి చేసుకున్న అనంతరం తిరిగి వారి గ్రామానికి చేరుకున్న సందర్భంగా వారినీ కలిసి ఆపరేషన్ జరిగిన విధానాన్ని తెలుసుకొని, తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పి వారికి బ్రెడ్ ప్యాకెట్స్ అందివ్వడం జరిగింది. అనంతరం క్లబ్ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటల్ ధీటుగా కంటి ఆపరేషన్ రెకుర్తి హాస్పటల్లో అన్ని సౌకర్యాలు కల్పించి ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ చేయించుకున్న వారు మరి సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది, పేదవారికి సహాయం చేయడానికి ఏ చిన్న అవకాశం దొరికిన లయన్స్ క్లబ్ సద్వినియోగం చేసుకొని సహాయం చేయడంలో ముందుంటుందని తెలిపారు. మీ గ్రామంలో కూడా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలనుకుంటే లయన్స్ క్లబ్ ను సంప్రదించాలని కోరారు. ఇట్టి కార్యక్రమానికి సహకరించిన రేకుర్తి హాస్పిటల్ చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ సిదుర సురేష్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మేకల మారుతి యాదవ్, తీగల శ్రీధర్,శ్రీనివాస్, అనిల్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుడు సామాజిక ఇంజనీరు: టిపిటిఎఫ్ నాయకత్వం స్ఫూర్తిదాయకం

**మహబూబాబాద్ జనవరి 19, మహమ్మద్ అక్బర్/ నవభూమి జిల్లా ప్రతినిధి:** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో డీఎస్సీ- 2024 ఉపాధ్యాయుల అవగాహన సదస్సు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సులో ప్రధాన వక్తగా ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఏ నరసింహారెడ్డి పాల్గొని ఉపాధ్యాయ ఉద్యమ చరిత్ర- సమకాలిన అంశాలు అనే అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చేపట్టిన ఉమ్మడి ఉద్యమాల నిర్మాణంలో ఆనాటి ఏపీటీఎఫ్ క్రియాశీలక పాత్ర పోషించిందని ఉపాధ్యాయ ఉమ్మడి ఉద్యమ సంస్థ ఫ్యాప్టో చైర్మన్ గా 14 సంవత్సరాలు ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గా నాయకత్వం వహించి అనేక సమస్యలను పరిష్కరించడం జరిగిందని వివరించారు.ఉపాధ్యాయ సంఘాలలో ఆనాటి ఏపీటీఎఫ్, ప్రస్తుత టిపిటిఎఫ్ కు ప్రత్యేక స్థానం ఉన్నదని ఫెడరేషన్ కేవలం ఉపాధ్యాయుల సంక్షేమం కోసమే కాకుండా విద్యారంగ అభివృద్ధి, సామాజిక సమస్యల పైన నిరంతరం పోరాటాలు చేస్తుందని అన్నారు. ఇలాంటి పోరాట వారసత్వం కలిగిన టి పి టి ఎఫ్ ను ముందుకు తీసుకు పోవాల్సిన బాధ్యత ఈ నూతన ఉపాధ్యాయుల పైన ఉన్నదని అన్నారు. టి పి టి ఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు సామాజిక ఇంజనీర్లని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంతోపాటు సామాజిక సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలని, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయులు, విద్యా రంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో వృత్తిలోకి అడుగుపెట్టిన నూతన ఉపాధ్యాయులు ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పైన అవగాహన కలిగి ఉండవలసిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ విద్యా రంగం సుదీర్ఘకాలం మునగడ






కొనసాగించాలంటే నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి రాష్ట్ర కౌన్సిలర్ శ్రీశైలం సోమవారం ఐలయ్య ఏ సువర్ణ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్ చీకటి ఉపేందర్,జిల్లా కార్యదర్శులు రాచకొండ ఉపేందర్, టి రవీందర్,కొండం జనార్దన్, సబియా భాను, చింత శ్రీలత వివిధ మండలాల బాధ్యులు సారెడ్డి రామలింగారెడ్డి, ఏ బాబురావు, సజ్జనము విద్యాసాగర్, గుండ్ల విజయ్ కుమార్, జి వెంకట రామ నరసయ్య, పపావత్ యాదగిరి, బాలాజీ, ఎం భావ్ సింగ్, వై క్రాంతి కుమార్, వై యాదయ్య, తీగల రమేష్ సీనియర్ నాయకులు బి రాజు సోమ విష్ణువర్ధన్, ఆర్ యాదగిరి,వి మనోహర్, పొద్దుటూరి రమేష్, వి ఎండి రఫిక్,చింతం శ్రీనివాస్, ధనుంజయ నాయుడు, 150 మందికి పైగా నూతన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

